# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 18 | 21.09.2025 | ఆదివారం






## కొందరికి అభివృద్ధి కనిచడం లేదు

- వ్యక్తిగత విమర్శలతో నీచ స్థాయికి దిగజారుతున్నారు
- నేను మళ్లీ పోటీ చేసేది లేదు!
- మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2




## కాంగ్రెస్ అభివృద్దే తమ లక్ష్యం

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- నిర్మలలో ఎంపీటీసీ క్లస్టర్ సమీక్ష సమావేశం

# కారు చీకట్లలో పాలకుర్తి!

- పండుగ పూట.. వెలగని వీధి దీపాలు
- పట్టింపులేని అధికారులు, సిబ్బంది



**పాలకుర్తి వాణి, పాలకుర్తి ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణ పండుగ బతుకమ్మకు ఎంతో ప్రాధాన్యత చారిత్రక నేపథ్యం ఉంది. ఆడపడుచులకు, నారీమణులకు అతి ముఖ్యమైన ఇష్టమైన ఫెస్టివల్ కూడా ఇదే. అయితే పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఈ పండుగ పూట దీపాలు వెలగని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే పలు వీధుల్లో ఇదే దుస్థితి నెలకొనగ.. ప్రధాన రోడ్ల కాలనీలో సైతం ఇదే పరిస్థితి ఉంది. బతుకమ్మ ప్రారంభంలోనే ఇలాంటి పరిస్థితులు ఉండడం పై మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేం పనితీరు అంటూ వారు గుసగుసలాడుతున్నారు. ఆదివారం ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగకు మహిళలు సుందరంగా ముస్తాబయి వీధుల వెంబడి పేర్చిన బతుకమ్మలను తీసుకోస్తారు. రాత్రి సమయంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఆ సమయంలో మహిళలు, చిన్నారులు చీకట్లో వెళ్ళాలంటే దారి కనపడని పరిస్థితులు ఉంటాయి. కాబట్టి అధికారులు సిబ్బంది వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు ఈ సమస్యపై పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరచారిని పాలకుర్తి వాణి ప్రతినిధి వివరణ కోరగ.. చరవాణిలో స్పందించలేదు. త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన సందేశ రూపంలో సమాధానం ఇచ్చారు. ఇప్పటికే దీపాలు వచ్చాయని స్తంభాలకు ఏర్పాటు చేసే పనిని వేగవంతం చేస్తామన్నారు.



### 'సిద్ధార్థ'లో బతుకమ్మ సంబరాలు

పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో టీచర్లు, విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.

- పాలకుర్తి వాణి, పాలకుర్తి



# అందరు సమన్వయంతో పనిచేయాలి

■ **వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్**

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** బాలల సంరక్షణకు ప్రభుత్వ విభాగాలన్ని సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన ఆపరేషన్ ముస్కాన్ అభినందన సభను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో శనివారం కమిషనరేట్ లోని సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన పోలీసు, మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, ఎన్జీవోస్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ హాజరై మాట్లాడారు. ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత విజయవంతం చేయడానికి కృషి చేసిన అధికారులకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. సీపీ మాట్లాడుతూ.. 177 మంది చిన్నారులను చాకిరీ నుంచి విముక్తి కలిగించారు అన్నారు. కార్యక్రమంలో



వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్స్ వసుధ, అనిల్ చందర్ రావు, ఉప్పలయ్య, యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె శ్యాంసుందర్, హన్మకొండ బి. ఆర్. బి కోఆర్డినేటర్ అవంతి, వరంగల్ హన్మకొండ జనగామ జిల్లాల బాలల సంరక్షణ విభాగం అధికారులు ఉమా, ఎస్ ప్రవీణ్ కుమార్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బలోపేతమే తమ లక్ష్యం

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** మండలంలోని నిర్మలలో ఎంపీటీసీ క్లస్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సమీక్ష నిర్వహించారు. పార్టీ కార్యకలాపాలు, బూత్ స్థాయి బలపరిచే కార్యక్రమాలపై చర్చ నిర్వహించారు. మార్కెట్ చైర్ పర్సన్ నల్లా ఆండాళ్, మండల అధ్యక్షులు శ్రీరామ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు ధర్మ రెడ్డి, పాండు కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న పాల్గొన్నారు.






## అభివృద్ధి కొంత మంది కళ్లకు కనిపించడం లేదు!

■ **వ్యక్తిగత విమర్శలతో నీచ స్థాయికి దిగజారుతున్నారు**
■ **నేను మళ్లీ పోటీ చేసేది లేదు!**
■ **మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ కలసిరావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రాలలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కొంత మంది రాజకీయంగా మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తూ అత్యంత నీచ స్థాయికి దిగజారుతున్నారని విమర్శించారు. మళ్ళీ ఎమ్మెల్యే గా పోటీ చేసేది లేదని నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డివో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఉద్యమకారులు చేపట్టిన చైతన్య యాత్ర పాలకుర్తికి చేరింది. చౌరస్తాలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అక్టోబర్ 26 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారుల హామీల అమలుకు వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ సంఘీ వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు అనుముల అంజిరావు, గుగులోతు రాములు నాయక్, వంగాల తిరుపతిరెడ్డి, మాటూరు యాకయ్య గౌడ్, వీరమల్ల రాజు, ఎడవెల్లి దండయ్య, ఐరన్ల మార్కండేయ, జోగు పరుశురాములు, పనికిరా చేరాలు, పొన్నం యాకయ్య, ఆరూరి సోమయ్య, గదపాక యాకయ్య, సొమ్మల్లు, మహేందర్, కోంరుమల్లు తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు ప్లేట్ల అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండల కేంద్రమైన పాలకుర్తి లోని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాకేష్‌కుమార్ సౌజన్యంతో 100 ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ ,మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సోమేశ్వర స్వామి మాస కళ్యాణం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా చండిక అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండికాసమేత శ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, అర్చకులు డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సూపరిడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## పుష్పలంకరణ వేడుకలో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** పెద్దవంగర మండలం గంట్లకుంటా గ్రామంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయా కూతురు పుష్పలంకరణ వేడుకకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. .కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341